క్లుప్తంగా

ఓటర్లకు ధైర్యం ఇచ్చేందుకే కవాతు



గ్రామాల్లో కవాతు నిర్వహిస్తున్న సీఆర్‌సీఎఫ్ సిబ్బంది

కొండాపురం : ఎన్నికల సమయంలో ధైర్యంగా స్వేచ్ఛగా ప్రజలు ఓటు హక్కు వినియోగించుకోవడానికి గ్రామాల్లో కవాతు నిర్వహిస్తున్నామని సీఐ వేణుగోపాల్ తెలిపారు. గురువారం ఆయన చౌటిపల్లె, కొండాపురం, పెంజి అనంతపురం, ఎస్.తిమ్మాపురం, లావనూరు గ్రామాల్లో సీఆర్‌పీఎఫ్ దళాలతో కవాతు నిర్వహించి మాట్లాడారు. గ్రామాల్లో ఏ సమస్య వచ్చిన వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో కొండాపురం ఎస్‌ఐ యోగీంద్ర, పోలీస్‌సిబ్బంది పాల్గొన్నారు.

పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి



ప్లాస్టిక్ బుట్టలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ లక్ష్మిగాయత్రి

వేంపల్లె : మన ఇంటితో పాటు చుట్టూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని వేంపల్లె ఎంపీపీ లక్ష్మిగాయత్రి తెలిపారు. గురువారం ప్రధానమంత్రి స్వచ్ఛతా కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి ప్లాస్టిక్ బుట్టలను పంపిణీ చేసి మాట్లాడారు. 1వ గ్రామ సచివాలయం పరిధిలో ఉన్న ప్రతి ఇంటికి రెండు ప్లాస్టిక్ బుట్టలు చొప్పున పంపిణీ చేసినట్లు తెలిపారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా పరిశుభ్రత పాటించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కటిక చంద్రశేఖర్, వార్డు మెంబర్ బికారి, సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారు.

అర్హుల ఇంటివద్దకే సంక్షేమ పథకాలు

ఎర్రగుంట్ల : అర్హత ఉంటే చాలు ప్రతి ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు వస్తాయని మున్సిపల్ చైర్మన్ మూలె హర్షవర్ధన్‌రెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని మేకలబాలయపల్లెలో గడప గడపకు వెళ్లి సంక్షేమ పథకాల లబ్ధిని ప్రజలకు వివరించారు. వచ్చే ఎన్నికల్లో ఎం.సుధీర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు తమ్మిశెట్టి బాలయ్య, పార్టీ నాయకులు వై.రాజారెడ్డి, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం

కొండాపురం : రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నాడని ప్రొద్దుటూరు ఎమ్మెల్సీ రమేష్‌యాదవ్ తెలిపారు. గురువారం మండలంలోని కొత్తపల్లె, సంకేపల్లెల్లో ఆయన గడప గడపకు తిరుగుతూ ఫ్యాన్ గుర్తుకే ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ జగదీశ్వర్‌రెడ్డి, ఉప మండలాధ్యక్షుడు విజయ్‌భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోషకాహారంతో ఆరోగ్యం పదిలం

పెండ్లిమర్రి : గర్భిణులు, బాలింతలు, ఐదేళ్ల లోపు చిన్న పిల్లలు పోషకాహారం తీసుకోకుంటే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఐసీడీఎస్ సీడీపీఓ రమాదేవి తెలిపారు. గురువారం మండలంలోని తుమ్మలూరు ఎంపీపీ పాఠశాలలో పోషణ పఖ్వాడ–2024 పక్షోత్సవాలపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా మూడేళ్లలోపు పిల్లల పెరుగుదలకు బాలామృతం అందిస్తోందన్నారు. గర్భిణులు, బాలింతలు, నిత్యం ఆకుకూరలు, పోషక విలువలు కలిగిన పప్పు ధాన్యాలు తీసుకోవాలన్నారు. అంగన్‌వాడీ సూపర్ వైజర్లు, అంగన్‌వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

జమ్మలమడుగు రూరల్ : నిరుద్యోగ యువతి, యువకులు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం ద్వారా కంప్యూటర్‌పై ఇస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ కె.సురేంద్రనాథరెడ్డి తెలిపారు. గురువారం పాలిటెక్నిక్ కళాశాలలో ఇటీవల డేటా ఎంట్రీ ఆపరేటర్ కోర్సులో శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికేట్లను ఆయన పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో నైపుణ్యాభివృద్ధి సంస్థ ప్రతినిధి ఎస్.మహమ్మద్ గౌస్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

యోగాతో మంచి ఆరోగ్యం సాధ్యం

పులివెందుల రూరల్ : స్థానిక జేఎన్‌టీయూ కళాశాల హ్యూమానిటీస్ అండ్ బేసిక్ సైన్సెస్ విభాగం, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో గురువారం యోగా–వ్యక్తిత్వ వికాసం అనే అంశంపై అవగాహన తరగతులను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యోగా గురువు వెంకటరామిరెడ్డి హాజరై మాట్లాడారు. యోగా ద్వారా శరీరం, మనసు సమన్వయం చెంది ఏకమై ధ్యానసాధన జరుగుతుందన్నారు.

సుస్థిర పాలన కోసం మేమంతా సిద్ధం



చెన్నూరులో ర్యాలీ నిర్వహిస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే, ఇతర నేతలు



సభలో మాట్లాడుతున్న కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి



సభకు హాజరైన ప్రజలు

చెన్నూరు : సంక్షేమ పథకాలు అన్ని వర్గా ప్రజలకు అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిదేనని ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి తెలిపారు. గురువారం చెన్నూరులో సిద్ధం సభను వైఎస్సార్ సీపీ నాయకులు పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ సభలో ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి, ఆర్టీసీ చైర్మన్ దుగ్గాయపల్లె మల్లికార్జునరెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు సురేష్‌బాబులు పాల్గొన్నారు. స్థానిక పోలీస్‌స్టేషన్, పాత రోడ్డు మీదగా పార్కువీధి నుంచి, సభా ప్రాంగణం కొత్త రోడ్డు వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, బీజేపీ అన్ని కలిసి పోటీకి సిద్ధమయ్యాయి అంటే మన ముఖ్యమంత్రికి ప్రజల బలం ఎంత ఉందో వారికి అర్థమవుతుందని తెలిపారు. ఎమ్మెల్యే పోచమరెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి మాట్లాడుతూ చెన్నూరు మండలాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేశామన్నారు. కొంతమంది ఈ అభివృద్ధిని చూసి జీర్ణించుకోలేక పోతున్నారన్నారు. ఇంత పెద్ద ఎత్తున పార్టీకి ప్రజలు బ్రహ్మరథం పడుతుంటే కొన్ని పచ్చ పత్రికలు వక్రీకరించి రాస్తున్నాయన్నారు. నియోజకవర్గంలో మూడవసారి పార్టీ జెండా ఎగరవేయడం తథ్యమని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో కమలాపురం నియోజకవర్గ ప్రజలు ఆశీర్వదించడం తథ్యమన్నారు. కార్యక్రమంలో టీటీడీ బోర్డుమెంబర్ మాసీమబాబు, సీకేదిన్నె జెడ్పీటీసీ పి.నరేన్ రామాంజులురెడ్డి, రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ అధ్యక్షుడు పులి సునీల్‌కుమార్, రాష్ట్ర హార్టికల్చర్ సంబటూరు ప్రసాద్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు గుమ్మ రాజేంద్రప్రసాద్‌రెడ్డి, ఎంపీపీ చీర్ల సురేష్‌యాదవ్, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్, జీఎన్ భాస్కర్ రెడ్డి, టౌన్ కన్వీనర్ ముదిరెడ్డి సుబ్బారెడ్డి, డిప్యూటీ మేయర్ బండి నిత్యానందరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్‌వీఎస్ఆర్, సీనియర్ నాయకులు గణేష్‌రెడ్డి, రాష్ట్ర అటవీ శాఖ డైరెక్టర్ శ్రీలక్ష్మి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ చంద్రఓబులరెడ్డి, నాయకురాలు భాగ్యమ్మ, జెసీఎస్ మండల కన్వీనర్ నిరంజన్‌రెడ్డి, శ్రీనివాసరాజు, సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

జగనన్న ప్రజల కోసం ఏమైనా చేస్తారు



లబ్ధిదారులకు వైఎస్సార్ చేయూత మెగా చెక్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి

ఎర్రగుంట్ల : జగనన్న ప్రజల కోసం ఎదైనా చెప్పారంటే.. చేసి తీరుతారని జమ్మలమడుగు ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి కొనియాడారు. గురువారం పట్టణంలోని ఎస్వీ కల్యాణ మండపంలో నిర్వహించిన వైఎస్సార్ చేయూత సంబరాలు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి కులం, మతం, ప్రాంతం పార్టీలను చూడాకుండా అన్ని వర్గాలకు సమన్యాయం చేశారన్నారు. చంద్రబాబు పొదుపు సంఘాల మహిళలను, రైతులను, యువతను మోసం చేశారని మండిపడ్డారు. గత ప్రభుత్వానికి, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి తేడాను మీరే గమనించాలన్నారు. కేవలం ఎన్నికలు వస్తున్నాయంటే ఆరునెలల ముందు దేవ గుడి కుటుంబీకులు మన ఊర్లకు వస్తారని, ఎన్నికలు పూర్తైన తర్వాత వారు కనిపించరన్నారు. మూడు సార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా ఉండి ఆదినారాయణారెడ్డి ఎర్రగుంట్లను ఏవిధంగా కూడా అభివృద్ధి చేయాలేదన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎం.హర్షవర్ధన్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యులు తమ్మిశెట్టి బాలయ్య, ఉపమండలాధ్యక్షుడు మల్లు వెంకట మోహన్‌రెడ్డి, వైస్ చైర్మన్ చంద్రకళ, మున్సిపల్ కమిషనర్ రామకృష్ణయ్య, వ్యవసాయ మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ హరిప్రసాద్‌రెడ్డి, ఈఓపీఆర్డీ రహంతులయ్య, వెలుగు ఏపీఎం జగదీశ్వరీ, మెప్మా టీఎంసీ నాగేంద్ర, కో–ఆప్షన్ సభ్యులు డి. సూర్యానారాయణ రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

కొండాపురంలో..

కొండాపురం : స్థానికంగా ఉన్న రాఘవేంద్ర ఆశ్రమ కల్యాణ మండపంలో వైఎస్సార్ చేయూత లబ్ధిదారులతో గురువారం నిర్వహించిన సమావేశంలో ఎంపీపీ లక్ష్మిదేవి పాల్గొని మాట్లాడారు. మండలంలో వైఎస్సార్ చేయూత నాల్గవ విడత 1970 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.3.69 కోట్లు జమచేశారన్నారు. అనంతరం లబ్ధిదారులకు మేగ చెక్కును అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ నాగప్రసాద్, ఏపీఎం ఓబులేసు, మండల కన్వీనర్ జగదీశ్వర్‌రెడ్డి, ఉప మండల అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, జెడ్పీటీసీ ఎద్దు భారతి తదితరులు పాల్గొన్నారు.

పులివెందులలో..

పులివెందుల రూరల్ : మండల సభాభవనంలో గురువారం మండల సమాఖ్య ఆధ్వర్యంలో వైఎస్సార్ చేయూత నాలుగవ విడత పంపిణీ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ గురురాజ్ మాట్లాడుతూ 40 నుంచి 60 సంవత్సరాలలోపు వయస్సు ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన మహిళలకు మండల వ్యాప్తంగా 882 మందికి రూ.1.68 కోట్లను ఖాతాలో జమచేశామన్నారు. అనంతరం ప్రజాప్రతినిధులు, అధికారులు మెగా చెక్కును లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ దివాకర్, వైఎస్సార్‌సీపీ నాయకుడు బలరాంరెడ్డి, మండల అధ్యక్షురాలు వరలక్ష్మి, ఉప మండల అధ్యక్షుడు విశ్వనాథరెడ్డి, ప్రతినిధులు, చేయూత లబ్ధిదారులు పాల్గొన్నారు.

చింతకొమ్మదిన్నెలో..

చింతకొమ్మదిన్నె : స్థానిక శ్రీ శక్తి భవన్ ఆవరణలో గురువారం నిర్వహించిన నాలుగవ విడత వైఎస్ఆర్ చేయూత కార్యక్రమంలో సీకేదిన్నె జెడ్పీటీసీ పి.నరేన్ రామాంజులురెడ్డి పాల్గొని లబ్ధిదారులకు చెక్కును అందజేసి మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట వేశారన్నారు. మండలంలోని 1749 మంది మహిళా లబ్ధిదారులకు రూ. 3,24,9400 వేలు అందించినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ గూడ ప్రభాకర్‌రెడ్డి, కో కన్వీనర్ కళయాదవ్, ఉప మండల అధ్యక్షుడు గజ్జల సుధాకర్‌రెడ్డి, ఏపీఎం వేణుగోపాల్‌రెడ్డి, బీసీసెల్ నాయకులు వేణుగోపాల్, సింగిల్ విండో అధ్యక్షుడు గజ్జల శ్రీరామిరెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు గజ్జల ఈశ్వర్‌రెడ్డి, సేవాదళ్ చైర్మన్ సిద్దు, సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.



సీకేదిన్నెలో మెగా చెక్కును అందజేస్తున్న జెడ్పీటీసీ నరేన్ రామాంజులురెడ్డి

సచివాలయ వ్యవస్థతో ఇంటి వద్దకే సంక్షేమం



సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

కమలాపురం : సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన వలంటీర్, సచివాలయ వ్యవస్థలతో సంక్షేమ పథకాలు లబ్ధిదారుని ఇంటికే చేరుతున్నాయని ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి తెలిపారు. గురువారం ఎల్లారెడ్డిపల్లెలో గ్రామ సచివాలయం, డాక్టర్ వైఎస్సార్ విలేజ్ క్లినిక్‌లను ఆయన ఇండస్ట్రియల్ స్టేట్ అడ్వైజర్ రాజోలి వీరారెడ్డితో కలసి ప్రారంభించారు. ముందుగా శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులకు భూమి పూజ

చింతకొమ్మదిన్నె : మండలంలోని రోడ్డుకృష్ణాపురం గ్రామంలో గురువారం కమలాపురం ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి, సీకేదిన్నె జెడ్పీటీసీ పి.నరేన్ రామాంజులురెడ్డిలు రూ.75 లక్షలతో సిమెంట్‌రోడ్డు, డ్రైనేజీ పనులకు భూమిపూజ చేసి ప్రారంభించి మాట్లాడారు. కమలాపురం నియోజకవర్గంను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యం అన్నారు.

పంట రసీదులను అందించండి

వీరపునాయునిపల్లె : 2023–2024 రబీ సీజన్‌లో పంటలు సాగుచేసి వాటిని నమోదు చేయించుకున్న ప్రతి రైతుకు రసీదులు అందజేయాలని మండల వ్యవసాయ అధికారి శ్యామ్‌బాబు వ్యవసాయ సిబ్బందికి తెలిపారు. గురువారం మండలంలోని తలపనూరులో పంటల నమోదు జాబితాపై నిర్వహించిన సామాజిక తనిఖీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మండలంలోని 15 రైతు భరోసా కేంద్రాల్లో సామాజిక తనిఖీ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. 5476 మంది రైతులు 19538 హెక్టార్లలో పంటలు సాగుచేసి పంట నమోదు చేయించుకున్నారన్నారు. పంట నమోదు చేయించుకున్న రైతుకు పంట సాగు వివరాలకు సంబంధించిన రసీదులను అందిస్తామన్నారు.

చక్కగా చదివి ఉన్నతంగా ఎదగాలి



పాఠశాలను ప్రారంభిస్తున్న వైఎస్ మనోహర్‌రెడ్డి, పాడా ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డి, తదితరులు



వేముల : గొల్లలగూడూరు పాఠశాల వద్ద శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న వైద్యులు ఇ.సి.దినేష్‌రెడ్డి



ముద్దనూరు : పాఠశాల నూతన భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి

పులివెందుల టౌన్ : విద్యార్థినులు చక్కగా చదివి ఉన్నతంగా ఎదగాలని మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి తెలిపారు. గురువారం రూ.4 కోట్ల పాడా నిధులతో నిర్మించిన స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చదువుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారన్నారు. ప్రతి పేదవాడు కార్పొరేట్ విద్యను అందుకునేలా పాఠశాల రూపురేఖలను మార్చడమే కాకుండా నాణ్యమైన విద్య ప్రతి ఒక్కరికి అందేలా కొత్త సంస్కరణలు తీసుకువచ్చారన్నారు. విదేశీ విద్యను కూడా అందుబాటులోకి తీసుకు వచ్చారన్నారు. కార్పొరేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోకుండా ఆంగ్ల మాధ్యమం, డిజిటల్ తరగతులు, ట్యాబ్‌లు అందించి మంచి యూనీఫామ్, షూష్, పుస్తకాలు స్వయంగా పరిశీలించి ఉచితంగా అందజేస్తున్న మీ జగన్ మామయ్యకు మీరంతా రుణపడి ఉన్నారన్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా ప్రతి విద్యార్థిని బాగా చదవాలని ఆకాంక్షించారు. ముందుగా పాఠశాల తరగతుల గదులను కౌన్సిలర్ శైలజ చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాడా ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, సివిల్‌సప్లై రాష్ట్ర డైరెక్టర్ హాల్ గంగాధరరెడ్డి, హెచ్ఎం చిన్నగంగిరెడ్డి, జేసీఎస్ ఇన్‌చార్జిలు పార్నపల్లి కిశోర్, చంద్రమౌళి, కౌన్సిలర్ కోడి రమణ, వైఎస్సార్‌సీపీ నాయకులు ఐటీఐ సాయి, జయప్రకాష్, తోటంశెట్టి హరి, సంపత్, రాజా, మైనార్టీ నాయకులు నూరుల్లా, అంకాలమ్మ ఆలయ చైర్మన్ నాగేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి ప్రభుత్వం విశేష కృషి

వేముల : రాష్ట్రంలో విద్యాభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి పేదలకు ఉన్నత విద్యను అందించడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని ప్రముఖ వైద్యులు డాక్టర్ ఈసీ దినేష్‌రెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని గొల్లలగూడూరు గ్రామంలో రూ.2.50 కోట్లతో నిర్మించిన ఉన్నత పాఠశాల నూతన భవనాలను, అలాగే వేములలో రూ.1.70 కోట్లతో నిర్మించిన టీటీడీ కల్యాణ మండపాన్ని ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డి, మండల ఇన్‌చార్జి నాగెళ్ల సాంబశివారెడ్డి, జడ్పీటీసీ వెంకటబయపురెడ్డి, ఎంపీపీ చల్లాగంగాదేవి, సీఎం కార్యాలయ కోఆర్డినేటర్ జనార్దన్‌రెడ్డి, మండల పరిశీలకులు లింగాల రామలింగారెడ్డిలతో కలిసి ఆయన ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా నాడు–నేడు నిధులతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాఠశాలల రూపురేఖలు మార్చారన్నారు. ప్రతి పేదవాడికి ఇంగ్లీషు విద్యా బోధనను చేరువ చేసి వారి భవిష్యత్తుకు బాటలు వేశారన్నారు. పాఠశాలల్లో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించారన్నారు. గత ప్రభుత్వంలో విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసి పేద విద్యార్థులను చదువుకు దూరం చేశారన్నారు. సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన అమ్మఒడి పథకం ద్వారా ప్రతి నిరుపేద చదువుకునేందుకు బాటలు వేశారన్నారు. జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన వంటి పథకాలు నిరుపేద విద్యార్థులకు ఉన్నత విద్యను అభ్యసించేలా చేశాయన్నారు. వేములలో గ్రామీణ ప్రాంత వాసులు టీటీడీ కల్యాణ మండపాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ రాజారెడ్డి, సర్పంచులు లక్ష్మీదేవి, రామాంజనమ్మ, వైఎస్సార్‌సీపీ నాయకులు వెంకటనారాయణ, చలపతి, మహేశ్వరరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ముద్దనూరులో..

ముద్దనూరు : మండలంలోని కొర్రపాడు గ్రామంలో నిర్మించిన నూతన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవనాలను ఎస్ఎస్ఏ పీవో ప్రభాకర్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. నాడు–నేడు కింద ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు, విద్యాబోధన మెరుగుపడిందన్నారు. రూ.1 కోటి 20 లక్షల వ్యయంతో భవనాలు చేపట్టామని, మౌలిక వసతుల కోసం మరో రూ.54 లక్షలు విడుదల చేస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఏపీవో రజనీకాంత్, ఎంఈవో నాగేశ్వరనాయక్, కొండాపురం ఎంఈవో ఓబులేసు, ప్రధానోపాధ్యాయుడు కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు మాటలను నమ్మి మోసపోవద్దు

జమ్మలమడుగు రూరల్ (మైలవరం) : ప్రజలు చంద్రబాబు మాటలను నమ్మి మోసపోవద్దని ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి తెలిపారు. గురువారం మైలవరం మండలంలోని జి.ఉప్పలపాడు, మాధవాపురం, తలమంచిపట్నం గ్రామాల్లో ఆయన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలతో ప్రజలు పొందిన లబ్ధిని వారికి వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు పాదయాత్రలో ప్రజలకు ఇచ్చిన హామీలనే కాకుండా ఇవ్వని హామీలను కూడా అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. చంద్రబాబునాయుడు మరోసారి ప్రజలను మోసం చేసేందుకు వస్తున్నారన్నారు. అనంతరం తలమంచిపట్నంలో నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రం, సచివాలయం, వైఎస్సార్ ఆరోగ్య కేంద్రం, వాటర్ ట్యాంక్‌ను ఆయన అధికారులతో కలసి ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు చంద్రశేఖర్‌రెడ్డి, నారపురెడ్డి జగదీశ్వర్‌రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు గుర్విరెడ్డి, వెంపలాకు రామాంజనేయ యాదవ్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ధన్నవాడ మహేశ్వరరెడ్డి, వినయ్ రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆలయ పునఃనిర్మాణానికి భూమిపూజ



పడమటి ఆంజనేయస్వామి పునఃనిర్మాణానికి భూమిపూజ చేస్తున్న వైఎస్ మనోహర్‌రెడ్డి

పులివెందుల టౌన్ : పట్టణంలోని పడమటి ఆంజనేయస్వామి ఆలయ పునఃనిర్మాణానికి గురువారం మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి భూమిపూజ చేశారు. అలాగే శ్రీరంగనాథస్వామి ఆలయంలో రూ.40 లక్షలతో నిర్మించిన కల్యాణ మండపం షెడ్డును, రూ 20 లక్షలతో భోజనశాల, మరుగుదొడ్లను నిర్మించారు. ఆలయంలో రూ.60 లక్షలతో నిర్మించిన కోనేరు, రూ.52.06లక్షలతో ఆలయంలో గ్రీనరీ, డివైడర్, లైట్లు పనులు పూర్తి కావడంతో వాటిని ప్రారంభించారు. అలాగే రూ.60 లక్షలతో శ్రీమిట్టమల్లేశ్వరస్వామి ఆలయ రాజగోపురం పనులు పూర్తి కావడంతో వాటిని ప్రారంభించారు. తూర్పు ఆంజనేయస్వామి ఆలయ గాలిగోపురాన్ని, అలాగే రూ.91లక్షల వ్యయంతో అంకాలమ్మ ఆలయ రాజగోపురాన్ని ఆయన ప్రారంభించారు. శ్రీరంగనాథస్వామి నూతన రథం కొరకు రూ.56 లక్షలు మంజూరు కావడంతో రథం తయారీకి సంబంధించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ఆలయాలకు మొత్తం రూ.1.50 కోట్ల నిధులను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. కార్యక్రమంలో శ్రీరంగనాథస్వామి, అంకాలమ్మ దేవస్థాన ఆలయ చైర్మన్‌లు సుధీకర్‌రెడ్డి, నాగేంద్రప్రసాద్, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, సివిల్ సప్లయ్ రాష్ట్ర డైరెక్టర్ హాల్ గంగాధర్‌రెడ్డి, ఆలయ గ్రూఫ్ ఆఫ్ టెంపుల్స్ పాలకమండలి సభ్యులు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

జోరందుకున్న వైఎస్సార్‌సీపీ ప్రచారం



ఫ్యాన్‌గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న కౌన్సిలర్ లక్ష్మిభార్గవి తదితరులు

పులివెందుల టౌన్ : ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో పులివెందులలో గురువారం వైఎస్సార్‌సీపీ ఎన్నికల ప్రచారం జోరందుకుంది. మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలోని పలు వార్డుల్లో ఆయా వార్డుల కౌన్సిలర్లు ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. 22వ వార్డులో కౌన్సిలర్ లక్ష్మిభార్గవి, 4వ వార్డులో కౌన్సిలర్ పార్నపల్లి కిశోర్‌ల ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. గత 5 సంవత్సరాల్లో జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించారు. త్వరలో జరిగే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, కడప ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరాలను కరపత్రాల రూపంలో ప్రజలకు అందించారు. మళ్లీ అభివృద్ధి సంక్షేమం కొనసాగాలంటే ఫ్యాను గుర్తుకు ఓటు వేసి జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకుందామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైఎస్సార్ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కొత్త రవికుమార్, సచివాలయం కన్వీనర్ శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు. అలాగే 30వ వార్డు చెన్నారెడ్డి కాలనీలో ఆ వార్డు కౌన్సిలర్ షాహీదా, వార్డు ఇన్‌చార్జి సిద్దయ్య, బూత్ కమిటీ సభ్యులు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించారు. 9వ వార్డు కౌన్సిలర్ సుంకర పుష్పావతి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

మరింత అభివృద్ధి కోసం ఫ్యాన్ గుర్తుకు ఓటేయండి



ఇందిరమ్మ కాలనీలో ప్రచారం చేస్తున్న డాక్టర్ రమ్యతారెడ్డి

కమలాపురం : జగనన్న ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధి మరింత పెరగాలన్నా, దేశంలో ఎక్కడా లేని విధంగా ఏపీలో సంక్షేమ పథకాలు కొనసాగాలన్నా ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి కూతురు డాక్టర్ రమ్యతారెడ్డి ప్రజలను కోరారు. గురువారం పట్టణంలోని 1వ సచివాలయ పరిధిలోని పుట్లంపల్లె, యానాదీ కాలనీ, అరవింద్ నగర్, ఇందిరమ్మ కాలనీల్లో ఆమె ఇంటింటికి తిరిగి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. మరింత అభివృద్ధి–సంక్షేమ పథకాల కోసం త్వరలో జరిగే సాధారణ ఎన్నికల్లో ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీ చేస్తున్న వైఎస్ అవినాష్‌రెడ్డి, పోచిమరెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డిల ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు ఉత్తమారెడ్డి, సుబ్బారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, మహ్మద్ సాదిక్, సుదర్శన్‌రెడ్డి, పుల్లారెడ్డి, గంగాధర్‌రెడ్డి, ఇస్మాయిల్, శ్రీనివాసరెడ్డి, నిఖిల్‌రెడ్డి, నాగేంద్రారెడ్డి, సతీష్‌రెడ్డి, చంద్ర ఓబుళరెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య పరీక్షలు

ఎర్రగుంట్ల : రైల్వే గేటు వద్ద ఉన్న నిరాశ్రయుల వసతి గృహంలో ఉచిత మెగా మెడికల్ క్యాంప్‌ను పట్టణ మెడికల్ ఆఫీసర్ శ్రీనాథ్‌రెడ్డి అనాథలకు వైద్య పరీక్షలు నిర్వహించారు.